


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం, 01-10-2023 | సంపుటి : 06 | సంచిక : 31 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# 100 ప్రాంతాలను గుర్తించి.. నెల రోజుల్లో అభివృద్ధి చేయండి: మోదీ



దిల్లీ: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ప్రధాని నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. తాము విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాల్లోనే అత్యంత వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. దీనికోసం ఔత్సాహికులైన అధికారులను గుర్తించాలని ఉన్నతాధికారులకు ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చి ' ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం అమలుపై ' సంకల్ప్ సప్తాహ్' పేరిట దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. శనివారం నుంచి ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నత అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం కేవలం నీతి ఆయోగ్ కార్యక్రమంగా మిగిలిపోకూడదని, ఆ 100 ప్రాంతాలు కచ్చితంగా జాతీయ సగటు అభివృద్ధి సూచీ అధిగమించాలని నొక్కి చెప్పారు. నెల వ్యవధిలో 100 వెనుకబడిన గ్రామాలను లేదా ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లయితే, భవిష్యత్‌లో ఆ సంఖ్యను 1000కి పెంచడం పెద్ద కష్టమైన పనేం కాదని ప్రధాని అన్నారు. వెనకబడిన జిల్లాల్లో పోస్టింగ్ అంటే అధికారులు దానిని పనిష్మెంట్‌గా భావించే వారని, అలాంటి స్థితి నుంచి సరికొత్త విధానాల ద్వారా వెనకబడిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎలా అభివృద్ధి చేస్తోందో మోదీ వివరించారు. యువ అధికారులు ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో వెనకబడిన ప్రాంతాల్లో సేవలందించాల్సిందిగా ప్రభుత్వం కోరిందని, నూతనోత్సాహంతో వాళ్లు పని చేయడమే ఈ మార్పునకు దారి తీసిందని ఆయన అన్నారు. ఆశించిన స్థాయిలో పని చేసిన ఉద్యోగులకు తర్వాతి కాలంలో మంచి అసైన్‌మెంట్‌లు లభించాయని మోదీ గుర్తు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన ఆకాంక్ష జిల్లాల విషయంలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు కూడా దీనిని కచ్చితంగా పాటించాలన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై టిడిపి పోరుబాట

### అక్టోబర్2న భువనేశ్వరి నిరాహారదీక్ష
### టిడిపి అధ్యక్షుడు అచ్చన్నాయుడు వెల్లడి



నంద్యాల,సెప్టెంబర్30 :టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అక్టోబర్ 2న నారా భువనేశ్వరి నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసిన ప్రాంతం లోనే టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అచ్చెన్న ప్రకటిం చారు. ఆ రోజు నారా భువనేశ్వరి నిరాహారదీక్ష చేస్తారని ప్రకటించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ అక్టోబర్ 2 రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు ప్రతి ఇంట్లో లైట్లన్నీ ఆపేసి ప్రజలు నిరసన తెలపాలని కోరారు. లైట్లు ఆపి వరండాలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో చంద్రబాబును జగన్ సర్కారు అరెస్ట్ చేయించిప నేపథ్యం లో ప్రజా ఉద్యమాలపై టిడిపి దృష్టి సారించింది. పోరును మరింత ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఈ అంశంపై నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో ఉండి న్యాయపోరా టం చేస్తుండగా.. అప్పటి నుంచి చంద్రబాబు సతీమణి నారా భువనే శ్వరి, నారా బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణ టీడీపీ క్యాడర్‌కు ధైర్యం చెప్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ క్యాడర్‌ను ఉత్తేజపరిచేలా వాళ్లు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సెప్టెంబర్



30న మోత మోగిద్దాం పేరుతో టీడీపీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మరోవైపు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అక్టోబర్ 2న నిరాహార దీక్ష చేపట్టను న్నారు. ఈ విషయాన్ని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడిం చారు. అదే రోజు ప్రజలు సైతం తమ సంఘీభావం తెలపాలని కోరారు. అక్టోబర్ 2న రాత్రి 7 గంటల నుంచి 5 నిమిషాల పాటు టీడీపీ అభిమానులం దరూ తమ ఇంట్లోని లైట్లు ఆపి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఇంటి బయటకు వచ్చి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్ జరిగిన ప్రాంతంలో శనివారం టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీలో అచ్చెన్నాయుడు సహా యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, నక్కా ఆనంద్‌బాబు, అశోక్ బాబు, బీద రవిచంద్ర, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్‌కు సిఐడి నోటీసులు

### 4న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్30( : అశోకా రోడ్డు 50లోని ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో టీడీపీ యువనేత నారా లోకేష్ ఉన్నారు. లోకేష్‌కి వాట్సాప్‌లో సీఐడీ అధికారులు 41ఏ నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్నానని వాట్సాప్‌లో సీఐడీ అధికారులకు నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. అక్టోబర్ 4న ఉదయం 10 గంటలకు సీఐడీ కార్యాలయానికి విచారణకు రావాలని లోకేష్‌కు పంపిన నోటీసులో సీఐడీ అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీలోని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ నివాసానికి సీఐడీ అధికారులు చేరుకున్నారు. నారా లోకేష్‌కు నోటీస్ ఇచ్చే ప్రయత్నంలో సీఐడీ అధికారులు అక్కడికి వెళ్లారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో 41ం కింద లోకేశ్‌కు నోటీసులు ఇచ్చారు. సీఐడీ నోటుసులపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కుంభకోణంలో ఏ14గా ఉన్న లోకేశ్.. రాష్ట్రం నుంచి ఢిల్లీకి పరారయ్యారని, 41ఏ నోటీసులు ఇచ్చేందుకు సీఐడీ అధికారులు ఢిల్లీ వెళ్తే.. లోకేశ్ తప్పించుకు తిరుగుతున్నారని వైసీపీ శ్రేణులు ఆరోపణలు చేస్తున్నాయి. సీఐడీ టీమ్ కి దొరక్కుండా లోకేశ్ దాగుడు మూతలు ఆడుతున్నారని, మీడియా కళ్లుగప్పి కార్లు మారుస్తూ రహస్యంగా మీటింగులు పెడుతున్నారం టూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తూ వైరల్ చేస్తున్నారు. ఐటీసీ మౌర్య నుంచి మరో చోటుకు మకాం మార్చారని, గల్లా జయదేవ్ ఇంటికి



కూడా రావడం లేదని ఆరోపిస్తున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు చేస్తున్న ఈ ఆరోపణలపై తాజాగా నారా లోకేశ్ స్పందించారు. పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశంలో సీఐడీ నోటీసుల గురించి చర్చించారు. తాను సీఐడీ నోటీసులు తీసుకుంటానని నేతలకు స్పష్టం చేశారు. తాను ఢిల్లీలోనే ఉన్నానని.. ఇప్పుడు హోటల్ మౌర్యలో ఉన్నానని లోకేశ్ వెల్లడించారు. ప్రతి రోజూ పార్టీ సమావేశాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. 50 అశోక రోడ్ లో ఎంపీ గల్లా జయదేవ్ నివాసంలో కూడా ఉంటున్నట్లు చెప్పుకొచ్చారు.

# నేటినుంచి పవన్ వారాహి యాత్ర

### అవనిగడ్డలో ప్రారంభం కానున్న వారాహి
### ఐదురోజులపాటు కొనసాగింపు: నాదెండ్ల



గుంటూరు,సెప్టెంబర్30 :రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ప్రజల్ని ఓ శక్తిగా మలిచేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లాలో అవనిగడ్డలోమొదలయ్యేయాత్ర అక్టోబర్1 నుంచి 5 రోజులపాటు షెడ్యూల్ ఖరారు అయిందన్నారు. నాలుగు నియోజకవర్గాలు అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ యాత్రలో పాల్గొని వారాహి విజయాత్రను సక్సెస్ చేయాలని నాదెండ్ల కోరారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారాహి వాహనంపై నుంచి పవన్ ప్రసంగిస్తారు. మరోవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ చేయనున్న మోత మోగిద్దాం కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ వారాహి విజయాత్రకు మద్దతు పలికిన టీడీపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి. ఎన్నికల వాతావరణం ఏర్పడుతున్న సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయనివ్వలేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా సైతం వారిపై కేసులు నమోదు చేసి వేధించారని తెలిపారు. వ్యవస్థలను ఉపయోగించుకుని, పోలీసులను ఇబ్బంది పెడుతూ ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్ష తీర్చుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు లాంటి నేతలపై కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడాన్ని గమనిస్తే ఏపీకి పెట్టుబడులు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో వేధింపుల పర్వం కొనసాగుతోందని, అభివృద్ధి జాడ కనిపించడం లేదన్నారు ప్రజలు టీడీపీ, జనసేనకు మద్దతు తెలిపి వైఎస్సార్ సీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో పార్టీ కార్యక్రమాలు, సీఎం జగన్ బటన్ నొక్కే కార్యక్రమాలు చేయడంపై విమర్శలు చేశారు.

# అందరికీ వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి





ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 30 విభారె న్యూస్:- ప్రజలందరికీ వైద్యం అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సీఎం. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శిల్పా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే కాక తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని కార్పొరేట్ హాస్పిటల్లో మన రాష్ట్ర ప్రజలకు వైయస్సార్ ఆరోగ్య పథకం కింద వైద్య సేవలు అందుతున్నాయ న్నారు. ముఖ్యమంత్రి ఆర్థిక స హయ నిధి కింద అనారోగ్యానికి గురైన వారికి ప్రభుత్వ సహాయం అందిస్తోందన్నారు. అలాగే ప్రతి గ్రామ గ్రామాలలో విద్య, వైద్యంతో

# ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



కర్నూలు సెప్టెంబర్ 30 ( విభారె ) :- ఓటింగ్ యంత్రాలను గోడౌన్స్ లో పకడ్బందీగా భద్రపరచాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు×. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని ఈ.వి.ఎమ్ గోడౌన్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తనిఖీ చేశారుఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి) ఆఫ్ ఈవీఎంలో భాగంగా బెల్ కంపెనీ నుంచి



వచ్చిన 5 మంది ఇంజనీర్లు వి వి ప్యాట్స్ ను పరిశీలించడం జరిగిందన్నారు.. ఆదివారం జిల్లాకు 7020 బ్యాలెట్ యూనిట్లు, 5460 కంట్రోల్ యూనిట్లు రానున్నాయని, వచ్చిన ఓటింగ్ యంత్రాలను పకడ్బందీగా భద్రపరచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రతాపరంగా తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఈవీఎం ల (ఫస్ట్ లెవెల్ చెకప్) నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

ఆదివారం, 01-10-2023

## ఇప్పుడూ జమిలీ లేనట్టే

వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ కు అందరూ రెడీ అయిపోయారు. కానీ కేంద్రం మాత్రం వెనుకడుగు వేసింది. ఇప్పుడల్లా సాధ్యం కాదని లా కమిషన్ నివేదిక సిద్ధం చేసినట్లుగా ప్రకటించేసింది. ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టమే అని రామ్ నాథ్ కోవింద్ కమిటీకి నివేదిక సమర్పించే అవకాశం ఉందని చెబుతున్నారు. జమిలి ఎన్నికలపై రిపోర్ట్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. ఒకే దేశం, ఒకే ఎన్నిక పై లా కమిషన్ సెప్టెంబర్ 27న సమావేశమైంది. లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రీతూరాజ్ ఆవస్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ సమావేశంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఈ కమిటీ చర్చిస్తోంది. ఈ కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే కేంద్రం తదుపరి కార్యాచరణ ఉండనుంది. అయితే ఈ కమిటీకి కాలపరిమితిలేదు. అందుకే ఎప్పుడు నివేదిక ఇస్తుందో స్పష్టత లేదు. అసెంబ్లీ, పంచాయతీలు, మున్సిపాలిటీలు, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం సాధ్యమవుతుందా లేదా ఈ కమిటీ నిర్ణయించనుంది. ఈ కమిటీకి లా కమిషన్ చేసే సిఫార్సులు కీలకం కానున్నాయి. ఏకకాల ఎన్నికలపై లా కమిషన్ నివేదిక 2024 ఎన్నికలలోపు వెలువడుతుందని భావిస్తున్నారు. భారతదేశంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను ఒకే చేసేందుకు లా కమిషన్ రాజ్యాంగ సవరణలను సూచించనుంది. 2024 ఎన్నికలకు ముందు ఒకే దేశం, ఒకే ఎన్నికలను తీసుకురావడం సాధ్యం కాదని కమిషన్ అంటోంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై సూచనలను పొందుపరిచేందుకు ఓ రిపోర్ట్‌ను తీసుకురావాలి. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై లా కమిషన్ నివేదిక ప్రత్యేకంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినది. అన్ని స్థాయిల ఎన్నికలు ఒకే సారి నిర్వహించాలంటే లెక్కలేనన్ని సమస్యలు ఉన్నాయి. వాటికి పరిష్కారాలు చూపడం అంత తేలిక కాదన్న వాదన వినిపిస్తోంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై లా కమిషన్ ఇలా చెప్పింది.. "వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై నివేదికను ఖరారు చేయడానికి సంబంధించి సంప్రదింపుల కోసం మరికొన్ని సమావేశాలు అవసరం. కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రక్రియను సులభతరం చేస్తాయని తాము నమ్ముతున్నాము.." అంది. "వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి, ప్రజలు తమ నాయకులను మరింత తెలివిగా ఎన్నుకుంటారు. ఎందుకంటే ఎన్నికలు తగినంత సమయం తర్వాత జరుగుతాయి. అందువల్ల ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు వేయరు.. బదులుగా, మేము దీన్ని మరింత అవగాహనతో చేస్తాములోక్‌సభ, అన్ని అసెంబ్లీలు, స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలకు కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అంశాలపై చర్చించేందుకు మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 2న ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి, కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాష్ ఉన్నారు. కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి. అయితే ఈ కమిటీలో చేరేందుకు అధిర్ రంజన్ చౌదరి నిరాకరించారు. ఈ కమిటీ తొలి సమావేశం సెప్టెంబర్ 23న జరిగింది. ఈ సమావేశంలో ఇతర పార్టీల అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించారు. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై సూచనలు చేసేందుకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలు, ఇతర గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలను ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించింది. ఏదైనా ఒక్క సారే ఎన్నికలు పెట్టగలరు కానీ.. తర్వాత మళ్లీ.. మధ్యలో ఎన్నికలు పెట్టాల్సిన పరిస్థితి వస్తుందని.. భారత ప్రజాస్వామ్యంలో ఉపఎన్నికలు? మధ్యంతర ఎన్నికలు.. ప్రభుత్వాలు కూలిపోవడం వంటివి కామన్ అని చెబుతున్నారు. అందుకే జమిలీ ఎన్నికలపై బీజేపీ మరోసా రి గెలిస్తే కొత్త ప్రయోగాలు చేసే అవకాశం ఉంది.

## సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్.వై.యస్.జగన్ మోహన్ రెడ్డి 51,488 మంది ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్పు చేసినందుకు ఉద్యోగులందరూ వై. యస్. జగన్ కి కృతజ్ఞత కలిగి ఉండాలి. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్టీసీ (పి టి డి) ఉద్యోగులకు ఫ్రెండ్లీ ముఖ్యమంత్రి గ, ఉద్యోగికి గ్యారెంటీ భరోసా అయినటు వంటి 'జిపిఎస్' ప్రయోజనం కల్పించడం హర్షణీయం.జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులకు 'ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం'- మొదటివరం, గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) కల్పించడం- రెండవవరం అని ఎ.రాజా రెడ్డి బోర్డు డైరెక్టర్ హర్షం వ్యక్తం చేసి పిడి ఉద్యోగుల తరపున జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి వర్యులుకి కృతజ్ఞతలు తెలియజేశారు.సిపిఎస్ విధానం వలన ఉద్యోగి పదవీ విరమణ తరువాత మూల వేతనం లో 20% పెన్షన్ లభించేది,దీనిని 33% కు పెంచాలని ఆఫీసర్స్ కోరగా,40% పెంచాలని మంత్రుల కమిటీ సిఫార్సు చేయగా, ఉద్యోగుల పక్షపాతి. అయిన జగన్ మోహన్ రెడ్డి జిపిఎస్ ప్రవేశపెట్టి ఉద్యోగి పదవీ విరమణ చేసిన నెలలో ఉన్న మూలవేతనం. పై 50 % పెన్షన్ చెల్లించాలని, సంవత్సరానికి 2 కరువు భృతులు (డి ఆర్) ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విధానంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగికి పరతి నెలా రు.25,000/- నుండి 50,000/- పెన్షన్ లభించును. ప్రజా రవాణా ఉద్యోగులకు జిపిఎస్ ద్వారా మెరుగైన పెన్షన్ సౌకర్యం కల్పించినందులకు పి టి డి ఉద్యోగులందరూ ఈ ప్రభుత్వానికి ఋణ పడి ఉండాలని ఎ. రాజా రెడ్డి బోర్డు డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రజా రవాణా అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి 9678 కోట్లు కేటాయించి దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని సహకారం అందించి సామాన్య ప్రయాణికుడు కూడా విలాసవంతమైన, సురక్షిత ప్రయాణం అనుభవించాలనే ఉద్దేశ్యంతో డీజిల్ బస్సుల స్థానం లో దశల వారిగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టడం చున్నది.ఆర్టీసీ సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగుల భార్య / పిల్లలకు ఆర్టీసీ సంస్థ లో ఖాళీలు లేకపోవడం వలన ప్రభుత్వంలోని విభాగాలలో, సచివాలయం నందు కారుణ్య నియామకాలు కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను కూడా పూర్తి చేయడం జరిగినది. రాబోవు రోజులలో ప్రజా రవాణా విభాగం భారతదేశం లోనే నెంబర్ 01 స్థానం చేరుకోవడంలో సందేహం లేదు.2024 సం. లో జరుగబోవు సార్వత్రిక ఎన్నికలలో గెలుపు కోసం చంద్రబాబు నాయుడు - తెలుగు దేశం పార్టీ తొలివిడత మిని మేనిఫెస్టో విడుదల సందర్భంగా మహిళల ఓట్లకు 'గాలం' వేయడానికి ' ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పరిధిలో ప్రయాణించే మహిళలకు ' ఉచిత ప్రయాణం హామీ ఇవ్వడం జరిగినది.ఆర్టీసీ అభివృద్ధిని ప్రక్కన పెట్టి ఎలాగైన ఆర్టీసీని సమాధి చేయాలనే కక్షతో జీవితాశయం నెరవేరలేదని చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టొ 2024 నందు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇవ్వడం జరిగినది. ఇప్పుడిప్పుడే గాడి లో పడుచున్న ప్రజా రవాణా వ్యవస్థ ఉచిత ప్రయాణ హామీలతో ఆర్టీసీ ప్రగతి చక్రం తిరిగి తిరోగమనంలోకి వెళ్ళే అవకాశం ఉన్నది.చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆయన తనయుడు లోకేష్ బాబు గన్నవరం నందలి ఆర్టీసీ స్థలం 28 ఎకరాలు హెచ్ సి ఎల్ వారికి ధారాదత్తం చేసినందున ఆర్టీసీకి 250 కోట్లు నష్టం జరిగినది. తండ్రి తనయుడు ఇద్దరికి ఆర్టీసీని ఆదరించే ఉద్దేశ్యం లేదు. ఈ ఇరువురి తో బహుపరాక్ గా ఉండాలని రవాణా ఉద్యోగులను, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ం. రాజా రెడ్డి ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ హెచ్చరించారు.ఆర్టీసీ ఉద్యోగులందరిని తన కుటుంబ సభ్యులుగా భావించి సమస్యల పరిష్కారం కొరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు, ఎంప్లాయీస్ యూనియన్ కు గుర్తింపు కల్పించినందుకు జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి కి ఎ. రాజా రెడ్డి, బోర్డు డైరెక్టరు కృతజ్ఞతలు తెలిపినారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వర్యులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశం తో ప్రతినెలా అధికారులు, ఉద్యోగులతో సంయుక్త సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు పంపడం జరిగినది.నంద్యాల, కర్నూల్ జిల్లాలలో అనేక పరిశ్రమలు వున్నందున కమర్షియల్. కార్గో ఆదాయం పెరుగుటకు చాలా అనుకూల పరిస్థితులు ఉన్నందున ఆదాయం పెంచుటకు ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలి ఎ .రాజా రెడ్డి బోర్డు డైరెక్టరు నంద్యాల, కర్నూల్ డిపో ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఉద్యోగులుగా మనమందరం నిరసనలు, ధర్నాల కు దూరంగా ఉండి నిబద్ధతతో విధులను నిర్వహించి సంస్థ పురోగతికి భాగస్వాములు కావాలని, తద్వారా సంస్థ పై ప్రభుత్వానికి నమ్మకం కలిగి ఉద్యోగుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ మన్ననలు, ప్రయాణీకుల ఆదరాభిమానాలు పొందే విధంగా సంస్థ ఉద్యోగులు కృషి చేయాలని ఎ. రాజా రెడ్డి ఆర్టీసీ బోర్డు డైరెక్టరు విజ్ఞప్తి చేయడం జరిగినది.

## ప్రజల ఆరోగ్యం పట్ల వైకాపా ప్రభుత్వం పూర్తి బాధ్యత తో ఉంది

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని,



జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను అందజేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :- ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి బాధ్యతతో ఉన్నారని అన్నారు. శనివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 ముందు ఏ ఇంట్లో కైనా ఎవరికైనా జబ్బు చేస్తే ప్రభుత్వం ద్వారా వారికి ఉచిత వైద్య సేవలు అందేవి కావన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం కార్పొరేట్ కు ధీటుగా ఉండాలన్న ఆలోచనతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 2019లో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా ఉండాలన్న ధ్యేయంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేక వైద్యులతో పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. అంతకంటే పెద్ద జబ్బులు ఉన్నవారికి నంద్యాల కర్నూలు విజయవాడ వంటి ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్య సేవలు అందించి వారిని ఇంటికి ఆరోగ్యంగా చేర్చడం జరుగుతుందన్నారు. సంక్షేమం సుపరిపాలన అభివృద్ధి తో వైకాపా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వీటితోపాటు రాష్ట్రంలోని ప్రజలు ప్రతి ఒకరు ఆరోగ్యంగా ఉండాలన్న ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య, అలాగే ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ వైద్యం అందేందుకు ఈ ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రతిపక్షాలు కల్లబొల్లి కబుర్లు చెబుతాయని వాటిని నమ్మవద్దన్నారు. ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మీరందరూ అండగా నిలవాలన్నారు. ఆళ్లగడ్డ వైకాపా పరిశీలకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇది ఒక మహత్తర కార్యక్రమం అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అందరూ ఆరోగ్యం ఉండాలన్నవి జగనన్న ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అధికారి డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారులు, వైస్ చైర్మన్ మాధనీ మరియమ్మ, కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి, గురుమూర్తి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఆళ్లగడ్డ వైకాపా కన్వీనర్ గోపవరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించండి

### గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటసుబ్బయ్య



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :- నిర్ణీత గడువులోగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునేలా వారికి అవగాహన కల్పించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య గృహ నిర్మాణ శాఖ ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో శనివారం నియోజకవర్గంలోని 6 మండలాల ఎంపీడీవోలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు, హౌసింగ్ ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలు ఏ ఏ స్టేజిలలో ఉన్నాయో పరిశీలించాలన్నారు. అలాగే పూర్తయిన గృహాలకు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. మరుగుదొడ్లు, ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మించనున్న ఇంకుడు గుంతల ఎంతవరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఏ ఈ లతో సమావేశమైన పిడి....ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల గృహ నిర్మాణ శాఖ ఏ ఈ లతో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, ఈ ఈ వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లో నూతన గృహ నిర్మాణాల కోసం ఆళ్లగడ్డ మున్సిపాలిటీని కలుపుకొని 3600 ఇండ్ల నిర్మాణాలకు ఆయా మండలాల ఏఈలు ప్రతిపాదనలు పంపించారని, ఇంకా ఎవరైనా నేర్పించుకుంటాము అనే వారు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రతిపాదనలో పంపాలన్నారు. ఇప్పటివరకు లబ్ధిదారులు ఎవరైనా గృహ నిర్మాణాలను ప్రారంభించుకోకపోతే వాటిని రద్దు పరచి, మళ్లీ నూతన లిస్టులో మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డిఈ నాగరాజు, ఆరు మండలాల ఏఈలు రమణారెడ్డి, నరసింహారావు, షఫీ, బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం... బాబు కోసం

### 18 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష....




విభరే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 30 నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ పై నిరసిస్తూ డోన్ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు 18వ రోజుకు చేరుకుంది. శనివారం బేతంచేర్ల మండలం, శంకలాపురం, సీతారామపురం, కొలుములపల్లె గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు "మేము సైతం - బాబు కోసం" అంటూ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో కూర్చున్నా వారికి డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతం కాటమయ్య, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ,రఫీ, బీసీ సెల్ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, మండలం ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ గారు,గోవిందరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో సంకలాపురం, సీతారామపురం, కొలుములపల్లె గ్రామ నాయకులు:హనుమంతరెడ్డి, వెంకటరాముడు, చంద్రశేఖర్, నాగరాజు, శశిరెడ్డి , మల్లిఖార్జున, మధు, వేంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శివ చంద్ర యాదవ్, అర్జున్, రమేష్, కన్నయ్య, సూరి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన సుబ్బారెడ్డి.



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 30 శనివారం రోజు నంద్యాల లో జరుగు పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం సందర్భంగా విచ్చేసిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారిని మర్యాద పూర్వకంగా కలసి మన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు

## వ్యాసరచన పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మక,విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

– ప్రధానోపాధ్యాయులు,ఖలీల్ అహ్మద్



కోసిగి, సెప్టెంబర్ 30 (విభారె న్యూస్) వ్యాసరచన పోటీలు విద్యార్థులలో సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ అన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "మత సామరస్యం అంటే ఏమిటి?ప్రస్తుత దేశ పరిస్థితులు, మత సామరస్యకత ఆవశ్యకత"అనే టీవీ వ్యాసరచన పోటీలలో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు, విద్యార్థులు చిన్న తనం నుంచే అన్ని మతాలను గౌరవించే సంస్కృతి ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కె. శంకరయ్య మాట్లాడుతూ"నేటి పరిస్థితుల్లో సమాజములో మతాల మధ్య అపనమ్మకాలు పెంపొందించడానికి కొన్ని శక్తులు కృషి చేస్తున్నాయని ఇది దేశానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని,అన్ని మతాల లక్ష్యం శాంతి స్థాపన అని,ఒక మతం మరొక మతాన్ని గౌరవించుకోవాలని,మతాల మధ్య సోదర భావాన్ని పెంపొందించుకోవాలని,అలాగే మూఢ నమ్మకాలు దేశ ప్రగతి నిరోధకాలు అని మూఢ నమ్మకాలు కృషికి ప్రతి పౌరుడు కృషి చేయాలని''పిలుపునిచ్చారు.అనంతరం వ్యాసరచన పోటీ జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ అదుపు తప్పి వ్యక్తి మృతి



కోసిగి,సెప్టెంబర్ 30 (విభారె న్యూస్) మోటార్ సైకిల్ అదుపు తప్పి వంకలో పడి అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన కోసిగి మండలం ఐరన్ గల్లుబిబికగ్గల్లు గ్రామాల మధ్యన శుక్రవారం నాడు రాత్రి చోటు చేసుకుంది.వివరాలు పరిశీలిస్తే మంత్రాలయం మండలం బసాపురం గ్రామంలో కాపరముంటు న్న నరసింహులు (60) అనే వ్యక్తి బంధువులను చూడడానికి కోసిగి మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి వచ్చి తిరిగి రాత్రి ఐరన్ గల్లు,కగ్గల్లు గ్రామాలమీదుగా బసాపురం గ్రామానికి బైక్ పై వెల్లు తుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వంకలో పడడంతో తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. రాత్రి కావడంతో ఎవరూ గమనించక పోవడంతో శనివారంనాడు ఉదయం పొలాలకు వెళ్లే రైతులు గమనించి ,ఇంకా బ్రతికి ఉన్నడేమోనని భావించి 108 అంబు లెన్స్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది.దీంతో బసాపురం లో ఉన్న కుటుంబస భ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసునమో దు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.కాగా మృతుడికి భార్య గంగమ్మ ఉన్నారు

## అహోబిలేసుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :– ప్రముఖ వైష్ణవక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని హైకోర్టు న్యాయమూర్తి రాజశేఖర్ రావు శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రాకను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల చార్యులు,ఓఎస్డి శివప్రసాద్,అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తిని ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కమ్యూనిస్టుల గురించి తప్పుగా మాట్లాడితే నాలుక కోస్తాం...

### సజ్జల రామకృష్ణారెడ్డికమ్యూనిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి......

### పి రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు.




కర్నూలు, సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :కర్నూలు నగరంలోని సిపిఐ కార్యాలయం నందు భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డినగర సహాయ కార్యదర్శి సి. మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. పి. రామచంద్రయ్య మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబం కమ్యూనిస్ట నేపథ్యం గల కుటుంబమని,సజ్జల రామకృష్ణారెడ్డి విజ్ఞత కోల్పోయి కమ్యూనిస్టులను విమర్శించడం ద్వారా ఆయన నైతిక విలువలను ఆయనే కోల్పోయాడనీ,సజ్జల రామకృష్ణారెడ్డి నీవు నీ బాస్ మెప్పుకోసం కమ్యూనిస్టుల గురించి నోటికొచ్చినట్లు మాట్లాడితే నాలుక కోస్తామని, కమ్యూనిస్టుల గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని, అవినీతి కేసులలో పీకల లోతు కూలిపోయి ప్రపంచంలోనే సుదీర్ఘకాలం బయలు పై ఉన్న ముఖ్యమంత్రి మీ బాస్ జగన్ రెడ్డి ధైర్యం చేసి మాట్లాడలేకపోతున్నాడు,నీవెంత మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి, ఎన్నికలకు ముందు మీ బాస్ కేంద్రం మెడలు వంచి ఏ.పీ.కి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన మీరు ప్రత్యేక హోదాని కేంద్రం దగ్గర తాకట్టు పెట్టిఎంతకీ అమ్ముడుపోయారు, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు, ప్రత్యేక ప్యాకేజీ నిధులు తీస్తామని తేలేదు మరి ఎంత కమ్ముడుపోయారనీ చెప్పాలి,తెలుగు రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన వందల మంది కార్యకర్తలు ఉండగా అంబానీ శిష్యునికి ఢిల్లీ వ్యక్తికి రాజ్యసభ సీటు ఎంతకీ అమ్ముకున్నారు.పోలవరం నిధులు లేవు, 2022 నూతన విద్యుత్ చట్ట సవరణ బిల్లుకు చేతులెత్తారు, నూతన విద్యా విధానం బిల్లుకు చేతులెత్తారు బిజెపి ప్రభుత్వం అడగకముందే రాష్ట్రపతి ఎన్నికలలో చేతులెత్తారు రాష్ట్రానికి రావాల్సిన హక్కులన్నిటిని తాకట్టు పెట్టారు సజ్జల మీరు ఎన్ని లక్షల కోట్లకు అమ్ముడుపోయారనీ సజ్జల రామకృష్ణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వం దగ్గర తాకట్టు పెట్టారు, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని తాకట్టు పెట్టారు మరి మీరు ఎంత కు అమ్ముడుపోయారు.కమ్యూనిస్టుల గురించి మాట్లాడేటప్పుడు వారి త్యాగాలు, పోరాటాలు గుర్తుపెట్టుకోవాలని దేశంలో ఉన్నటువంటి మేధావులంతా కమ్యూనిస్టులు లేని దేశం ఊహించలేమని చెబుతుంటే,బాస్ మెప్పుకోసం కమ్యూనిస్టులను విమర్శించడం సజ్జలకు ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. తక్షణమే సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూనిస్టులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ఏబీఎన్ డిబేట్లో మాపార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ తెలుగుదేశం పార్టీతో ప్రజా సమస్యలపై కలిసిపని చేస్తాం, పోరాటాలు చేస్తాం, అన్నాడే తప్ప ఎన్నికల పొత్తు గురించి ఎక్కడ మాట్లాడలేదు బిజెపి కి అంట కాగుతున్న వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల విధానాలు ఒకటేనని ఒకవేళ తెలుగుదేశం బిజెపితో తెగదింపులు చేసుకుంటే అప్పుడు ఎన్నికల విధానాలపై సిపిఐ పార్టీగా ఆలోచించేస్తామని వారు అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి గారిని అరెస్టు చేసినప్పుడు కూడా అరెస్టు చేసే విధానం సరైనది కాదని ఆనాడు మపార్టీ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి ఖండించారు, ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసిన విధానం సరైనది కాదన్నాము తప్ప, ఆయన చేసిన అవినీతిని వెనకేసుక రాలేదనీ,కమ్యూనిస్టులు ఎప్పుడూ అవినీతిపరులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తారని, భవిష్యత్తులో ఎప్పుడైనా కమ్యూనిస్టు గురించి నోరు జారితే నాలుక కోస్తామని ఆయన సజ్జలను హెచ్చరించారు

# సజ్జల రామకృష్ణారెడ్డి తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు



--నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :-ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హెచ్చరించారు. నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బాధ్యతాయుత ప్రతిపక్ష పార్టీగా కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తుందని, ప్రజల కోసం నిరంతరం ఉద్యమిస్తుందని అటువంటి పార్టీపై సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూనిస్టులు టిడిపికి అమ్ముడుపోయారని అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. కమ్యూనిస్టులను కొనగలిగే సత్తా ఈ భూమి మీద ఎవరికి లేదన్నారు. వైకాపాకు అనుకూలంగా మాట్లాడితే ఒక రకంగా, వ్యతిరేకంగా మాట్లాడితే మరో రకంగా పెడార్థాలు తీయడం సజ్జలకే చెల్లిందన్నారు. ప్రజావేదిక కూల్చినప్పుడు తాము తప్పు పట్టామని, ఇసుకను ఇష్టారాజ్యాంగ అమ్ముకున్నారని, జగన్ పాత్ర ఇందులో ఉందని అందుకే ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు. మద్యపానం నిషేధిస్తామని చెప్పి మద్యం మాఫియాతో కోట్లు గడుస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో తెల్లవారుజామున అడ్డగోలుగా ఒక బందిపోటునో, టెర్రరిస్టునో అరెస్ట్ చేస్తున్నట్లు చంద్రబాబును అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం జగన్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. స్కిల్స్ స్కాం, ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్ జరిగి ఉంటే నాలుగున్నర సంవత్సరాల పాటు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే జగన్ ప్రత్యేక హోదా తెస్తానని చెప్పారని ప్రస్తుతం ఎందుకు తెలేదని ప్రశ్నించారు. కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన అన్నిటికీ చేయెుచ్చుతూ జై కొడుతున్న జగన్ కేంద్రం నుండి ఎంత లబ్ధి పొందాడని ప్రశ్నించారు. అంగన్ వాడీలు విజయవాడలో ర్యాలీ పెడితే ఎక్కడికక్కడ అరెస్టు చేశారని, అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా అనుమతి రద్దుచేసి ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. ఆటో వాళ్లకు 10,000 ఇచ్చి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని, 300 యూనిట్ల విద్యుత్ దాటితే సంక్షేమ పథకాలు రద్దవుతున్నాయని పేర్కొన్నారు. మోడీ చెప్పినప్పుడల్లా తమ ఎంపీలు చెయ్యి ఎత్తెందుకు ఎంత ప్యాకేజీ తీసుకున్నారో తెలపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కలిసి వచ్చే పార్టీలతో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు,సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి భాస్కర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# "చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భువనేశ్వరి నిరాహార దీక్ష"

### నంద్యాలలో ప్రకటించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు





నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :-చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అక్టోబర్ 2న నారా భువనేశ్వరి నిరాహార దీక్ష చేస్తారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. నంద్యాలలో శనివారం మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ అయిన ఆర్కే ఫంక్షన్ హాల్ నందు దాదాపు రెండు గంటల పాటు జరిగిన పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం అనంతరం భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, అచ్చెన్నాయుడులు మాట్లాడుతూ అక్టోబర్ 2 రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు ప్రతి ఇంట్లో లైట్లన్నీ ఆపేసి ప్రజలు నిరసన తెలపాలని, లైట్లు ఆపి వరండాలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయాలన్నారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు చేస్తున్నారని, మూడో తేదీ వరకు ఈ దీక్షలు కొనసాగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 97 మంది బాబుపై బెంగతో చనిపోయారని, వారిని పరామర్శించేందుకు ఒక కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. జనసేన పార్టీతో కలిసి టిడిపి ఎన్నికల్లో పోటీ చేస్తాయని, త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకుల పేర్లను వెల్లడిస్తామన్నారు. పవన్ కళ్యాణ్ నాలుగు రోజులపాటు వారాహి యాత్ర చేస్తారని, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు అండగా నిలవాలని, ఆయనకు మద్దతు పలకాలని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాల జగన్ పాలనలో అరాచకం రాజ్యమేలిందని, ఇష్టరాజ్యంగా కేసులు పెట్టుకుంటే పోయారని, అక్రమ కేసులు తమ కార్యకర్తలపై పెట్టారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి ఓడిపోతుందనే బెంగతో జగన్ కేసులు పెడుతున్నారని పార్టీ తరఫున లీగల్ సెల్ వారికి అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నీటిపారుల ప్రాజెక్టులపై సందర్శన సమయంలో అంగళ్ళ కేసులో దాదాపు 50 మందిపై కేసులు పెట్టారని, వారు నిన్ననే విడుదలయ్యారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పిఎసి సమావేశంలో కమిటీ సభ్యులు నందమూరి బాలకృష్ణ, అచ్చెన్నాయుడు, కాల్వ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్, షరీఫ్, నిమ్మల కృష్ణప్ప, బిసి జనార్ధన్ రెడ్డి, అనిత, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఫరూక్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ అధ్యక్షులు గౌరవ వెంకట్ రెడ్డి టిడిపి డోన్ ఇన్చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, నంద్యాల టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డి, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

# కోసిగిలో వరుస దొంగతనాలు ఆగేదెన్నడూ?

### పోలీసులు దొంగలను పట్టుకునేదెన్నడూ...

కోసిగి,సెప్టెంబర్ 30 (విభారె న్యూస్)మండల కేంద్రమైన కోసిగిలో వరుస దొంగతనాలు ఆగడం లేదు.శుక్రవారంనాడు అర్ధరాత్రి కోసిగి నడిబొడ్డున ఉన్న గీతా మందిరం సమీపంలో గల గట్టు వెంకటేష్ ఇంట్లోకి దొంగలు జొరబడి బీరువాలు పగల గొట్టి దొంగతనంకు పాల్పడం కలకలం రేపింది. ఇంటి యజమాని వెంకటేష్ ఈ నెల27 వతేదీన ఇంటికి తాళాలు వేసి కుటుంబంతో కలసి శ్రీ షిరిడిసాయి బాబా దర్శనార్థమై షిరిడీకి వెళ్లారు.ఇది పసిగట్టిన లోకల్ దొంగలు ఇంటి వెనుక వైపు నుండి ఇంట్లోకి జొరబడి రంపంతో తలుపుల తాళాలు కోసి దొంగతనానికి పాల్పడ్డారు. పక్కింటి వారి సమాచారంతో పోలీసులు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు.ఇంటి యజమాని షిరిడి నుండి తిరిగి వచ్చాక దొంగలు ఏమేమి దోచుకెల్లరో తెలిసే అవకాశం ఉంది.ఇంటి యజమాని షిరిడి నుండి కోసిగికి తిరిగి వచ్చే వరకు ఇంటికి తాళాలు వేసుకొని పోలీసుల ఆధీనంలో ఉంచుకున్నారు.కాగా ఇప్పటివరకు కోసిగిలో వరుసగా చాలా దొంగతనాలు జరిగాయి.తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగలు రెచ్చిపోతున్నారు. ఒకే ఏరియాలోనే నాలుగైదు వరుస దొంగతనాలు జరిగినా పోలీసులు స్పందించకపోవడం తో గ్రామంలో విమర్శలకు దారితీసింది. పోలీసులు దొంగలను పట్టుకునే దెన్నడూ.? కోసిగిలో దొంగతనాలు ఆగేదెన్నడూ? అంటూ గ్రామంలో పలువురు పలు రకాలుగా చర్చుకుంటున్నారు.





# వొకేషనల్ కళాశాలలో ఉచిత మెడికల్ క్యాంప్





కర్నూలు, సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :కర్నూలు జిల్లా బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో శ్రీ రామ కృష్ణ సేవాసమితి,కర్నూలు వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సూచించిన ఆదర్శాలైన త్యాగము మరియు సేవా భావాలను విద్యార్థులలో పెంపొందించడానికి డాక్టర్. కె .జి .శరత్ చంద్ర బాబు హాజరయి శనివారం నాడు “ ఉచిత చర్మ వ్యాధుల చికిత్స శిబిరం “ నిర్వహించారు. దాదాపు 250 మంది విద్యార్థులకు తమ చర్మ సంబంధిత సమస్యలకు అపెక్స్ కంపెనీ వారి సౌజన్యంతో రెప్రజెంటేటివ్ బి .వెంకటేష్ ముప్పై వేల రూపాయల విలువ చేసే మందులను సేకరించి వితరణ చేయడమైనది . కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ .నాగస్వామి నాయక్ లెక్చరర్స్ రామకృష్ణ, నాగరాజు, విజయశేఖర్, మల్లికార్జున, కృష్ణ మోహన్, జబీన్ అక్తర్, సుజాత, లక్ష్మి, గిరిజారాణి, సోమేష్, పార్థసారథి పటేల్ మరియు రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు హుస్సేన్ పీరన్, కో ఆర్డినేటర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం సమావేశం

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్.జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం నందు 02-10-2023 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జాతీయ ఓబిసి విభాగం చైర్మన్ కెప్టెన్ అజిత్ సింగ్ యాదవ్ సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం సమావేశం జరుగునని కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం చైర్మన్ ఎం కాశీం వలి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని జాతీయ కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ ప్రస్తావించిన అంశమునకు సంఘీభావం తెలుపుతూ ఈ సమావేశం జరుగునని అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వబడునని తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు జాతీయ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ నాగరాజు నవర్కర్, రాష్ట్ర ఓబిసి విభాగం చైర్మన్ మూల వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేయుచుదురు.కనుక ఈ కార్యక్రమమునకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఓబిసి విభాగం నాయకులు పార్టీ అనుబంధ సంస్థలయిన కర్నూలు సిటీ కాంగ్రెస్, జిల్లా మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ సెల్, లీగల్ సెల్, డాక్టర్ సెల్, కిసాన్ సెల్, సేవాదళ్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు.

# జగనన్న కాలనీల్లో పర్యటన

మంత్రాలయం, సెప్టెంబర్,30,( విభారే న్యూస్): పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్న గారు, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నారయణ మూర్తి శనివారం జగనన్న కాలనీల్లో పర్యటించారు. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి నివేదికను స్పెషల్ ఆఫీసర్ నారయణ మూర్తి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ నిర్మాణ పనులను వేగవంతం గా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, ఈవోపీఆర్డి ప్రభావతి, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణ అవకతవకలపై విచారణ జరిపించాలి

**ప్రజాప్రతినిధులు నిర్మాణంలో అవినీతి పాల్పడ్డారని రిజిస్టర్ ఆరోపణలపై స్పందించాలి**

**నిబంధనలు పాటించని రిజిస్ట్రార్ ను తొలగించాలి**

**వసూలు చేసిన ఫీజులు విద్యార్థులకు తిరిగి చెల్లించాలి**

**పై అంశాలపై గవర్నర్ ఫిర్యాదు చేస్తాం**




కర్నూలు, సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :కర్నూల్ నగరంలో ఉన్నటువంటి క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణంలో అనేకమంది ప్రజాప్రతినిధులు అవినీతి పాల్పడ్డారని ఇటీవల రిజిస్టర్ ఆరోపణలపై జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించాలని ,ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు డిమాండ్ చేశారుశనివారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు విలేకరుల సమావేశంలో లెనిన్ బాబు మాట్లాడుతూ 55 కోట్ల రూపాయల వ్యయంతో సిల్వర్ జూబ్లీ కాలేజ్ ఆవరణంలో నిర్మించిన క్లస్టర్ యూనివర్సిటీ భవనాల నిర్మాణంలో కాంట్రాక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులు అవినీతి పాల్పడ్డారని ఆ యూనివర్సిటీ రిజిస్టర్ స్వయంగా ఆరోపించడం వీటిపై జిల్లా ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. అవినీతికి పాల్పడ్డారో లేదో తమ నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ లో ఉన్న భవనాల నిర్మాణ పూర్తి చేసి పూరిస్థాయిలో మెరుగైన విద్యను అందించాలని, క్లస్టర్ యూనివర్సిటీ అనుబంధంగా నిర్మిస్తున్న భవనాలలో ఉర్దూ యూనివర్సిటీ నిర్వహణ కోసం ఉపయోగించుకోవాలని ఆలోచన విరమించుకొని క్లస్టర్ యూనివర్సిటీ అవసరాల కోసం ఆ భవనాలు వినియోగించాలని కోరారు. నీతులు చెప్పే రిజిస్టర్ ఎందుకు నియమాలు పాటించరు క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణంలో అనేక అవకతవకలు పాల్పడ్డారని నీతులు చెప్తున్న రిజిస్టరు తన డిప్టేషన్ పూర్తయిన రిలీవ్ కాకుండా రిజిస్టర్ పదవిని పట్టుకొని వేలాడడం పట్ల ఆయన ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్ గా ఉన్న డి శ్రీనివాసులు డిప్యూటేషన్ పై కర్నూల్లో క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ గా రెండు సంవత్సరాలు పదవిలో కొనసారని, ఉన్నత విద్యా మండలి నీ డిప్టేషన్ రద్దయింది వెంటనే యూనివర్సిటీలో చేరాలని ఆదేశించిన మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డి శ్రీనివాస్ తిరిగి యూనివర్సిటీలో చేరాలని ఆదేశించిన ఆ నియమా నిబంధనలు ఎందుకు పాటించడం లేదని అన్నారు. అడ్మిషన్ పొందే టైం లో జగనన్న విద్యా దీవెన అర్హులైనటువంటి అభ్యర్థుల నుండి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడని నిబంధన ఉన్న నిబంధనకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి మొత్తం ఫీజులు వసూలు చేశారని ఆ ఫీజులను వెంటనే తిరిగి విద్యార్థికి చెల్లించాలని డిమాండ్ చేశారు. క్లస్టర్ యూనివర్సిటీలో నియమ నిబంధనలో పాటించకుండగా ఏకపక్ష పరిపాలన చేసేందుకు కుట్ర చేస్తున్నటువంటి రిజిస్టర్ పై సమగ్ర విచారణ జరిపించి ఆ స్థానంలో కొత్త వ్యక్తిని కొనసాగించాలని అన్నారు.కెవిఆర్ కళాశాలలో కూడా నిబంధన విరుద్ధంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేశారని, కొంతమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక విద్యకు దూరమయ్యారని, సుమారు విద్యార్థుల నుంచి కోటి రూపాయలు వసూలు చేసిన వాటిని కూడా తిరిగి విద్యార్థులకు చెల్లించాలని, క్లస్టర్ యూనివర్సిటీ అనుబంధంగా నూతనంగా నిర్మిస్తున్న భవనాలు పూర్తిచేసి క్లస్టర్ యూనివర్సిటీ కోసమే ఉపయోగించుకోవాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణ అవకతోకలపై మరియు రిజిస్టర్ నిబంధనలు పాటించకుండగా కొనసాగడం పట్ల రాష్ట్ర గవర్నర్ తో పాటు ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రులకు ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ రిజిస్టర్ను ఎందుకు వెనక వేసుకొని వస్తున్నారు అర్థం కావడం లేదని, అనేక విద్యార్థి, యువజన, అధ్యాపక సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి యు కారుమంచి నగర కార్యదర్శి బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30 విభారె న్యూస్.మండల పరిధిలోని బనవాసి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బున్న వాళ్లకి పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవాళ్లు కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి కుటుంబ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు అధికారులు డాక్టర్లు ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చుకుంటూ వాళ్ళ ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని పరిష్కారం దిశగా నడుస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని ఆయన అన్నారు. ప్రతి పథకం ప్రజల సంక్షేమం కొరకే చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి ఆరోగ్యానికి పెద్దపీట

**-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ప్రారంభించిన ఎంపీపీ వై. గిరిజమ్మ**

**- గ్రామాల్లోనే కంటి పరీక్షలతో పాటు అన్ని రకాల ఖరీదైన వైద్య సేవలు.**

**- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. గిరిజమ్మ .**



మంత్రాలయం , సెప్టెంబర్,30,( విభారె న్యూస్):దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రతి పేదవాడి ఆరోగ్యానికి పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని మంత్రాలయం ఎంపీపీ వై. గిరిజమ్మ అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్న గారి సూచన మేరకు మండల పరిధిలోని రాంపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ /వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీపీ వై. గిరిజమ్మ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్టాల్స్ వద్ద వైద్య సేవల కోసం వివరాలు నమోదు చేసుకుంటున్న వారి, గ్రామ సచివాలయ భవనం లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కంటి వెలుగు సేవలను పరిశీలించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించి వంటకాలను రుచి చూసి గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ నారయణ మూర్తి, ఎంపీడీవో మణిమంజరి, తహసీల్దార్ చంద్ర శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ వై. గిరిజమ్మ అమ్మ గారు మాట్లాడుతూ ఇప్పటికే తుంగభద్ర గ్రామంలో పీహెచ్ సీ కేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చొరవ తో తుంగభద్ర గ్రామంలో ప్రత్యేకంగా డాక్టర్ ను నియమించి అత్యవసర సేవలకు ఉపయోగపడే విధంగా 104 వాహనం కూడా ఏర్పాటు చేయడమైనది. అంతే కాకుండా త్వరలోనే రూ 4 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం చేపడతామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రి తరహా లోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామాల్లోనే వైఎస్సార్ కంటి వెలుగు తో పాటు ఖరీదైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది కాబట్టి ముఖ్యంగా వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకోవాలని, వైద్య సేవలు అవసరమైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. గిరిజమ్మ పిలుపునిచ్చారు. అంతకు ముందు సమావేశానికి హాజరైన ఎంపీపీ వై. గిరిజమ్మకి, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ /వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి కి వైద్య శాఖ తరుపున శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ప్రభావతి, ఐసీడీఎస్‌సీడీపీవోనాగమణి,సూపర్‌వైజర్ లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, వైద్యాధికారులు వసంత కుమారి, భావన, సురేష్, గోవిందమ్మ, పిల్లల డాక్టర్ మురార్జీ, జనరల్ ఫీజీషియన్ కుమారు నాయుడు, వైద్య, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో లారీ డ్రైవర్ మృతి

**సంతాపం వ్యక్తం చేసిన మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం**



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 30 మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మధు (36) గుండెపోటుతో శనివారం వేకువ జామున మృతి చెందాడు.ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు.మృతుని స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి దినం మధు తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూలుకు తరలించారని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు వారు తెలిపారన్నారు.మృతునికి భార్య,9 సంవత్సరాల కుమార్తె,7 సంవత్సరాల కుమారుడు వున్నారని ఆయన అతి చిన్న వయసులో అకాల మరణం చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.లారీ యజమానులు మౌల,అలి,లారీ డ్రైవర్లు,మధు,జయం –మిరెడ్డి,రామచంద్రుడు,సురేష్,నా యుడు,వెంకటేశ్వర్లు, దస్తగిరి,రంగనాయకులు,హరి,రంగడు,అధిక సంఖ్యలో డ్రైవర్లు తదితరులు నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్గోను తనిఖీ చేసిన ఆర్టీసీ బోర్డ్ మెంబర్ రాజారెడ్డి.

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్.కర్నూలు ఏపీఎస్ఆర్టీసీ కార్గో అభివృద్ధి కమిటి అధ్యక్షులు ఎ. రాజారెడ్డి శనివారం కార్గో సెక్షన్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు కార్గోను అభివృద్ధి చేయుటకు పలు సూచనలు చేశారు. వేగవంతమైన డెలివరితో పాటు,పార్సళ్ళను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. కర్నూలు-1 డిపో గ్యారేజీలో ఏర్పాటు చేసిన సభలో కార్మికులను ఉద్దేశ్యించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు రమణ,కర్నూలు-1 డిపో మేనేజరు శ్రీమతి సుధారాణి, ఆదోని డిపో మేనేజరు రఫీక్, కర్నూలు-1, కర్నూలు-2 ఎమ్మిగనూరు డిపోల అసిస్టెంట్ మేనేజర్లు, రెండు డిపోల డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులపై వాహనంతో దాడి చేసిన అధికారులను వెంటనే విధుల నుండి తొలగించాలి

నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 30 విభారె న్యూస్ :-. నంద్యాల జిల్లా ఎక్సైజ్ పోలీస్ లా దాడుల్లో ఆలే బాధ తాండ లో జరిగిన సంఘటన యావత్ గిరిజనుల.కు భయభ్రాంతులకు గురి చేస్తా ఉంది తండాలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది నాటు సారా తయారు చేస్తున్న వారిని పట్టుకొని శిక్షించాలన్న ఉద్దేశంతో శుక్రవారం తెల్లవారుజామున ఎక్సైజ్ సిబ్బంది కి ఎవరు దొరకక. ఇద్దరు మిత్రులు కలిసి.తమ పొలం పనులకు వెళ్తుండగా ఎక్కడికి వెళ్తున్నారు అని కూడా అడగకుండా గిరిజనులపై పోలీస్ వాహనంతో వెనకాల నుండి దాడి చేయడం చాలా బాధాకర విషయమని నిజంగా వాళ్లు సారా వ్యాపారం చేస్తా ఉంటే వారిని పట్టుకొని చట్టానికి అప్పగించవలసిన వారే చంపేయాలని ఆలోచనతో పోలీస్ వాహనంతో వారిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి వారి పట్ల పోలీస్ శాఖ పై ఉన్న నమ్మకం కూడా ప్రజల కు పోతుందని ఆయన తన ఆవేదనలో వ్యక్తం చేశారు సంఘటనలో భారీగా గాయపడిన ఎన్ బాలునాయక్ అనే వ్యక్తి మృతికి కారుకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి వారిని వీధుల నుండి తొలగించాలి ఆ కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని కేటాయించాలని అలాగే 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అదేవిధంగా మరొక వ్యక్తి గాయపడి ఇబ్బందులకు గురవుతున్నాడని వారిని కూడా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనిఇలాంటి సంఘటనలు పునరాత్వం కాకుండా ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్ కోరారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**